31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం 08 జులై 2026 | పేజీలు : 8

### మహిళా పోలీసుల ఆరోగ్య రక్షణకు

## జిల్లా పోలీసుల ప్రత్యేక చొరవ







- విధి నిర్వహణకు, కుటుంబ సంక్షేమానికి బలమైన పునాది
- ఎస్పీ అశోక్‌కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 7 :** జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, అధికారుల ఆరోగ్య పరిరక్షణ కు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధా న్యత ఇస్తోందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు ఆరోగ్యం గా ఉన్నప్పుడే కుటుంబానికి, సమాజాని కి, పోలీసు శాఖకు మరింత సమర్థవం తంగా సేవలందించగ – 2లో

# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

- ఇంటింటా ఫీవర్ సర్వేలు, డ్రై డే, యాంటీ లార్వా చర్యలు క్రమం తప్పకుండా నిర్వహించాలి
- డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా నివారణకు అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలి
- ఫీల్డ్ స్థాయిలో వాస్తవ పరిస్థితులనే నివేదించాలి
- కలెక్టర్ బి.సత్యప్రసాద్






**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 7:** సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో వ్యాధుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులతో మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను పూర్తిగా అదుపులోకి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఇంటింటా సర్వేలు, ఫీవర్ సర్వేలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉండే అవకాశమున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మన పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకుంటే జ్వరం రాదు అనే సందేశం ప్రతి ఇంటికి చేరేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఫీల్డ్ స్థాయి వాస్తవ పరిస్థితులనే నివేదికల రూపంలో అందించాలని, అనవసరంగా తప్పుడు నివేదికలు సమర్పించడం సరికాదని స్పష్టం చేశారు. దోమలు ఎంతో తోరగా వ్యాప్తి చెందుతాయి.. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా కార్యాచరణ ఉండాలని అన్నారు.ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి క్రమం తప్పకుండా సర్వేలు నిర్వహించాలని, ఇక పై డ్రై డే కార్యక్రమాలను కేవలం శుక్రవారం మాత్రమే కాకుండా ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఇంటిలో పాత టైర్లు, కూలర్లు, పూల కుండీలు, ఖాళీ సీసాలు, ఇతర నీరు నిల్వ ఉండే వస్తువులను క్షేత్రస్థాయిలో పరిశీలించి లార్వా పెరిగే ప్రదేశాలను గుర్తించాలని తెలిపారు. ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు స్వయంగా ఫీల్డ్‌లో పర్యటిస్తేనే ఇటువంటి ప్రదేశాలను గుర్తించగలమన్నారు. గ్రామంలో లేదా పట్టణంలో ఒక్క ఇల్లు, ఒక్క ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసినా అక్కడి నుంచే సీజనల్ వ్యాధులు ప్రారంభమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతిరోజూ కనీసం 30 శాతం గృహాలను కవర్ చేస్తూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, మెడికల్ కిట్లు, పరీక్షా సామగ్రి తగినంత నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో వీధి ఆహార విక్రేతలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వారి వ్యాపార ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఇళ్లలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలని, నీరు నిల్వ లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు సమర్పించే నివేదికలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు వ్యత్యాసం ఉండకూడదని, స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని సూచించారు.ప్రజలకు ఆరోగ్యం, పరిశు భ్రత, దోమల నివారణ చర్యలపై గ్రామాలు, పట్టణాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని తెలిపారు. కరపత్రాలు, చెత్త సేకరణ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి, అనుమానితుల నుంచి –2లో

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

### అల్ఫోర్స్ అధినేత డా.వి.నరేందర్ రెడ్డి






**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 7 :** బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అల్ఫోర్స్ అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్యాల ఎక్స్ రోడ్డులోని, విద్యానగర్, శివవీధిలోని అల్ఫోర్స్ పాఠశాలల్లో ఆషాడ మాసం సందర్భంగా ముందస్తు బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ నవదుర్గ చిత్రపటానికి పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అల్ఫోర్స్ అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని, ఈ పండుగకు చాలా విశిష్టత ఉందన్నారు. తెలంగాణ ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని, ఎన్నో తరాల నుంచి బోనాలు సమర్పించి ఆయురారోగ్యాలతో సాగుతున్న ఈ ఘనమైన సంప్రదాయం ఎలాంటి లోటుపాట్లు లేకుండా కొనసాగడం శు భపరిణామమని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలు పల్లెలకే పరిమితం కాకుండా నేడు ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో కూడా ఉత్సాహంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. మతాలకు అతీతంగా అందరూ పాల్గొంటూ అమ్మవారికి జ్యోతి ప్రజ్వలనతో ప్రేమ –2లో

### బీజేపీ నేతలకు దమ్ముంటే

## కాలేశ్వరంపై సీబీఐతో విచారణ చేయించాలి





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 7 :** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,బిజెపి నేతలకు దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై తీర్మానం చేసి సిబిఐ విచారణకు పంపిన అంశంపై విచారణ జరిపించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ధర్మారం మండలం లంబాడీ తండాలో బంజారాల శీత్ల పండుగ ఉత్సవంలో మంత్రి అడ్లూరి పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంపై బిజెపి నాయకులు చేస్తున్న ఆరోపణలపై స్పందించారు. సిబిఐ విచారణకు తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే ఇప్పటి వరకు విచారణ ముందు కు సాగడం లేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.కాళేశ్వరంపై సీబీఐ విచారణ కేంద్ర ప్రభుత్వం ఆదేశిస్తేనే బీజేపీ బీఆర్ఎస్ ఒకటి కాదని భావిస్తామని లేదంటే రెండు పార్టీలు ఒకటేనని ప్రజలకు వివరిస్తామని మంత్రి తెలిపారు.

**తండాలకు మౌళిక వసతుల కల్పనే ద్యేయం...**

ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి తండా గూడెం లకు అన్నిరకాల మౌళిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. బంజేరుపల్లి, కమ్మర్ ఖాన్ పేట తండాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. నియోజక వర్గంలోని తండాల రోడ్లను ప్రధాన రహదారు లకు –2లో

## పికప్ పాయింట్ బేకరీలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 7 :** జగిత్యాల పట్టణంలోని పికప్ పాయింట్ బేకరీలో ఫుడ్ బ్రెడ్‌లో ఈగ కనిపించిందంటూ కస్టమర్ చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష బేకరీని తనిఖీ చేయగా పరిశుభ్రత లోపాలు గుర్తించారు. శానిటేషన్ మెరుగుపరచాలని నిర్వాహకులకు సూచించారు. లేబులింగ్ లేని కొన్ని ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని బేకరీ నిర్వాహకుడికి నోటీసు జారీ చేశారు. గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష హెచ్చరించారు.

## ఎస్సీ వర్గీకరణ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాట ఫలితం

**-ఎండపల్లిలో ఘనంగా ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**




**చురకలు విలేకరి, ఎండపల్లి, జూలై 7 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్న కుమారస్వామి మాట్లాడుతూ, సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని అన్నారు. మందకృష్ణ మాదిగ కేవలం మాదిగ జాతి అభ్యున్నతికే కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల సంక్షేమం కోసం కూడా అనేక ఉద్యమాలు చేశారని కొనియాడారు. చిన్నారుల గుండె సంబంధిత ఉచిత శస్త్రచికిత్సలు, ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ వంటి పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాందికట్ల రాజేశం, బోరకుంట రాజయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకుడు సముద్రాల రమేష్, సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, గజ్జెల రాజేష్, దొనబండ శంకర్, చెన్న సతీష్, జంగిల్ లక్ష్మణ్, మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘువర్ధన్, వాడ్కాపురం రవి, గజ్జెల మల్లయ్య, ఎంఆర్‌పీఎస్ నాయకులు అజయ్, రమేష్, ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

**మొదటి పేజీ తరువాయి...** ఆప్యాయతలు చాటుతున్నారన్నారు. తరతరాలుగా వస్తున్న ఆనవాయితీని నేటి తరం కొనసాగించడం తెలంగాణకు ప్రత్యేకత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ఓ తల్లి మైసమ్మ, పోచమ్మ తెచ్చామమ్మ, బోనం అమ్మ బోనమే మా దైవం తదితర నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణలో చిన్నారులు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. ఈ ఉత్సవాల్లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల ఆరోగ్య రక్షణకు

# జిల్లా పోలీసుల ప్రత్యేక చొరవ

**మొదటి పేజీ తరువాయి...**లరన్నారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు అధికా రులకు సర్వైకల్ క్యాన్సర్పై అవగాహన కల్పించి, వ్యాధి నివారణ లక్ష్యంగా జగిత్యాల పట్టణంలోని ఐఎంఏ హాల్లో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, మహిళా పోలీసు సిబ్బంది కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలోనూ విశేష సేవలందిస్తున్నారన్నారు. అలాంటి మహిళా సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరన్నారు. మహిళా పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ అవగాహన, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో ఒకటని, అయితే సరైన సమయంలో హెచ్పివి వ్యాక్సిన్ తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని చాలావరకు నివారించవచ్చని తెలిపారు. మహిళలు ఆరో గ్యానికి సంబంధించిన ఎలాంటి సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. పోలీసు శాఖలో సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలు, వ్యాధి నివారణ మార్గాలు, హెచ్పివి వ్యాక్సిన్ ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరంపై మహిళా పోలీసు సిబ్బందికి వివరించారు. అనంతరం అర్హులైన మహిళాపోలీసు సిబ్బందికి సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్ఐలు గీత, సుప్రియ, డా. పద్మిని, డా.జి.శ్రీలత, డా. మంగాదేవి, డా. అరుణ, డా. జయంతి, వైద్య సిబ్బంది, మహిళా పోలీసు అధికారులు, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి...**రక్త నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపించాలని ఆదేశించారు. డ్రై డే కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యంతో అమలు చేయాలని, ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫాగింగ్ మిషన్లు, ఆయిల్ బాల్స్, యాంటీ లార్వా స్ప్రేలు తగినంత అందుబాటులో ఉండేలా చూడాలని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. అన్ని శాఖల ఫీల్డ్ సిబ్బంది ఒకే బృందంగా పనిచేస్తూ సీజనల్ వ్యాధుల నియంత్రణలో సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో వైద్యశాఖ అధికారులు జిల్లాలో ఇప్పటివరకు రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, వాటికి అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు. రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసి యాంటీ మలేరియా, యాంటీ డెంగ్యూ స్ప్రేలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఫీవర్ సర్వేల్లో ఇప్పటివరకు ఎవరికీ జ్వర లక్షణాలు గుర్తించలేదని, శానిటేషన్ కమిటీల ద్వారా క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు, యాంటీ లార్వా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిఆర్డిఓ రఘువరన్ , డిపిఓ మధుసూదన్, ఎం.పి.డి.ఓ.లు, వైద్య అధికారులు, మున్సిపల్ కమీషనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రిషి కన్వెంట్ స్కూల్‌లో

# ఉచిత దంత వైద్య శిబిరం






**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 07:** కరీంనగర్ పట్టణంలోని 37 వ డివిజన్ లో ఉన్న రిషి కన్వెంట్ స్కూల్‌లో డా. ఎం.ఏ. రెహ్మాన్ డెంటల్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ దంత వైద్యులు డా. ఎం.ఏ. రెహ్మాన్, డా. కొత్తకొండ సందీప్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, నోటి ఆరోగ్య పరిరక్షణ, దంతాల సంరక్షణ, పరిశుభ్రత పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. అవసరమైన విద్యార్థులకు తగిన వైద్య సూచనలు అందించారు. 6-10 వ తరగతి విద్యార్థి విద్యార్థినిలు సుమారు గా 150 మంది దంత పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్, రిషి కన్వెంట్ స్కూల్ చైర్మన్ కామరపు చిన్నప్ప పాల్గొని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, వైద్య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## బీజేపీ నేతలకు దమ్ముంటే కాళేశ్వరంపై సీబీఐతో విచారణ చేయించాలి

**మొదటి పేజీ తరువాయి...**కలుపుతూ 68 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గిరిజన భవన నిర్మాణానికి 25 లక్షలు కేటాయించినట్లు, సేవాలాల్ మహారాజ్ దుర్గామాత ఆలయాలకు సంబంధించి త్వరలోనే పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మారం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 7 :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టిన రోజుతో పాటు ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్త దగ్గర ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం ఎమ్మార్పీఎస్ ను మందకృష్ణ మాదిగ స్థాపించి అలుపెరుగని పోరాటం చేసి విజయాన్ని సాధించి షెడ్యూలు కులాల ప్రజలకు సమాన వాటా కల్పించారని గుర్తు చేశారు.

# కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటి విడుదల చేయాలి

**చురకలు విలేకరి ఎండపల్లి, జూలై 7 :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం ఎండపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం మాట్లాడుతూ, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి తక్షణమే నీటిని విడుదల చేసి రైతుల నారుమళ్లకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారు



మళ్లకే నీరు అందించలేకపోతే నాట్లు వేసిన తర్వాత రైతుల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వంపూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే అధికారులు కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని విడుదల చేయాలని,లేకపోతే కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ తరఫున లక్ష మందితో కాళేశ్వరం ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గాజుల మల్లేశం, పడిదం నారాయణ,ముక్తి చెందు, ఉప్పు రాజయ్య, తనుగుల జగతి, గంగాధరి రాజేశం, చెలుపూరి లచ్చయ్య, మంతెన సతీష్, మంతెన రామయ్య, దాసరి కొమురయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయొద్దు

**- మెట్‌పల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**చురకలు విలేఖరి ఇబ్రహింపట్నం జులై (07) :** థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయొద్దని కోరుతూ తెలంగాణ పవర్‌ప్లాంట్ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగులు పెద్ద మొత్తంలో నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో థర్మల్ పవర్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా,విద్యుత్ ఉద్యోగుల వివిధ సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో నీళ్లు,నిధులు,నియామకాలు వస్తాయని తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రైవేటీకరణ పేరుతో ఉద్యోగుల కుటుంబాల్లో చీకటి చాయలు అమ్ముకునే పరిస్థితి నెలకోదని



వెంటనే ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోరుతూ పవర్ ఎలక్ట్రాసిటీ జాక్ తోపాటు,ఉద్యోగులు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గంగనాల ఆయకట్టు మరమ్మత్తులు

**- కాలువ ,ఆయకట్టును, గోదావరి నదితీరం పరిశీలినలో**

**- నీటిపారుదల శాఖ డి ఈఈ మురళి కృష్ణ**

**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం జూలై (07) :** గంగనాల ఆయకట్టు కాలువ ఎక్కడ నీరు లీకేజీ కాకుండా చూసి మరమ్మతులు చేస్తామని నీటి పారుదల శాఖ మెట్‌పల్లి డిఈఈ మురళికృష్ణ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గోదావరి నది పైన ఉన్న గంగనాల మాట కాలువను స్థానిక రైతులు ప్రజాప్రతినిధులతో కలిసి నీటిపారుదల



శాఖ అధికారులు పరిశీలించారు. మొదటి గల్మ చెక్కలగండి ప్రాంతంలో శిథిలవస్తుల ఉండగా నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియ కొనసాగుతున్నట్లు డీఈఈ తెలిపారు. ఇటీవల సదర్ మార్టు బ్యారేజ్ నిర్మాణం తో నిర్మల్ జిల్లా ప్రాంతా రైతుల కోసం సైడ్ వాల్ నిర్మాణం చేపట్టెందుకు ప్రయత్నం చేయగా రైతులు అడ్డుకున్నా ప్రదేశాన్ని సిబ్బంది రైతులతో కలిసి పరిశీలించారు. గంగనాల ఆయకట్టు కాలువ ద్వారా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి ,యామాపూర్ ,పకీరు కొండాపూర్, మల్లాపూర్ మండలంలోని నడికుట, మొగిలిపేట్ ,ఓబులాపూర్ ,సంగెం శ్రీరాంపూర్,దామరాస్ పెల్లి, వాల్గొండ గ్రామాలలో 6 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, గంగనాల ఆయకట్టు లీకేజీలు, కాలువ మరమ్మత్తుల కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపి రైతులకు రెండు పంటలు పంటల చూస్తామని డి ఈ ఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఈఈలు సాజీత్ ,చైతన్,కవిత,సర్పంచ్ తరి రామనుజం, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి మురళి, లస్కర్ సత్తయ్య, గణేష్ రైతులు అరె రమేష్, దోనికెన రాజేష్, పుప్పాల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (07) :** లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎంపీడీవో సిహెచ్ గణేష్ అన్నారు. మంగళవారం మండలం గోధూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపిడిఓ పరిశీలించారు. ఇంటి నిర్మాణ లబ్ధిదారులతో జరుగుతున్న పనుల వివరములు తెలుసుకుని త్వరగా నిర్మాణం పనులు పూర్తి అయ్యేటట్లు చూస్తూ లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు, సలహాలు ఇవ్వవలసిందిగా పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్ చేస్తున్న ఎస్ బియం ఐ హెచ్ హెచ్ ఎల్ సర్వే ఫోటో పరిశీలించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యండి అర్షద్,



ఫీల్డ్ అసిస్టెంట్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# శీతల భవాని వేడుకలు అధికారికంగా నిర్వహించాలి




**చురకలు విలేకరి,కొడిమ్యాల,జూలై 7 :** శీతల భవాని వేడుకలు అధికారికంగా నిర్వహించాలని గంగారాం తండా సర్పంచ్ గుగులోతు వినోద్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కొడిమ్యాల మండలం గంగారాం తండాలో శీతల భవాని వేడుకలు సర్పంచ్ గుగులోతు వినోద్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపడుచులతో లంబాడి సాంప్రదాయ పద్ధతిలో శీతల భవాని విగ్రహాలకు పసుపు కుంకుమతో అలంకరణ చేసి, దేవతలకు గుడాలు నైవేద్యం సమర్పించారు. పాడిపశువులను దేవతల చుట్టూ తిప్పి, గిరిజన సంప్రదాయ వేషధారణలో వేడుకల్లో పాల్గొన్నారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని వనదేవతలను పూజించారు. అనంతరం సర్పంచ్ వినోద్ నాయక్ మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దేవత శీతల భవాని వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. గిరిజన ఐక్యత చాటేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు వేడుకలు నిర్వహించి గిరిజన ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని,శీతల భవాని జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, భూక్యా రాజు,గోవిందు, కాలియా శ్రీనివాస్, రాజ్య సురేష్, దీప్ సింగ్,బాల్య రూపుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి బాలిక మృతి



**చురకలు విలేకరి, వెల్గటూర్, జూలై 7 :** వెల్గటూర్ మండలం జగదేవ్‌పేట గ్రామానికి చెందిన లాస్య(14) అనే మైనర్ బాలిక పురుగుల మందు తాగి మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం బాలిక సోమవారం సాయంత్రం హాస్టల్ నుంచి ఇంటికి వచ్చిందని, మంగళవారం పురుగుల మందు తాగగా అస్వస్థతకు గురికాగా, వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్య లోనే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరణానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**చురకలు విలేకరి, కోరుట్ల, జూలై 7 :** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కోరుట్ల మండలం కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట అంబేద్కర్ చావడిలో ఎమ్మార్పీఎస్ జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనతడుపుల అంజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32 ఏళ్ల సుదీర్ఘ పోరాట చరిత్రలో ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు జరిగాయన్నారు. ఒక్క రక్తపు చుక్క కూడా నేలపై పడకుండా శాంతియుత మార్గంలో లక్ష్య సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మాదిగ ఉద్యమకారులందరికీ అభినందనలు తెలిపారు. ఉద్యమంలో అమరులైన భారతక్క, యాదయ్యతో పాటు ప్రాణత్యాగం చేసిన ఉద్యమ వీరులను స్మరించుకున్నారు. రాత్రింబవళ్లు శ్రమించి ఉద్యమాన్ని ముందుకు నడిపించిన కార్యకర్తల కృషి ఫలితంగానే ఎస్సీ వర్గీకరణలో ఏబీసీడీ వర్గీకరణ సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నడిపి మల్లయ్య, సంఖ్య రాకేష్, వనతడుపుల రవి, గంగాధర్, లక్ష్మి, నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సాగునీటి సమస్య పట్టించుకోని ప్రభుత్వం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 7 :** కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంప్ హౌజ్ ద్వారా నీటిని వదిలి రైతులకు సాగునీరు అందించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, రైతులు సాగునేటికోసం ఇబ్బందులు పడుతుంటే వారి కష్టాలుప్రభుత్వాని కి కనబడడం లేదాఅంటూ వెల్గటూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్, మాజీ ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ లు విమర్శించారు. మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండల కేంద్రంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. రైతుల పట్ల ప్రభుత్వం వ్యవహారిస్తున్న



తీరును ఎండ గట్టారు. రైతుల భూములను సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మిస్తే లేనిపోని ఆరోప ణలతో ఒక పిల్లర్ కుంగితే దాన్ని రాద్ధాంతంచేసి రిపేర్ చేయకుండా, ఎక్కడ కెసిఆర్ కు పేరు వస్తుందోననే ఉద్దేశంతో నీటిని నిల్వచేయ కుండా వదిలి వేయడంతో నీరు వృధాగా సముద్రం పాలౌతుందని విమర్శిం చారు. ప్రస్తుతం నారుమళ్ళకే నీరు ఇవ్వలేని ప్రభుత్వం రాబోయే పంటలకు నీరెలా ఇస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదారాలు లేని ఆరోపణలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్ట్ ను బదునాం చేస్తున్నారని, లేనిపోని హామీలిచ్చి నెరవేర్చకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారని, యాప్ ద్వారా ఎరువుల విక్రయం అంటూ ఇబ్బంది పెడుతున్నారని,బోనస్ చెల్లింపుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీటిని తరలించి రైతులకు సాగునీరు అందించాలని లేకుంటే పెద్దఎత్తున రైతుతో కలిసి తామే నీటిని విడుదల చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జూపాక కుమార్, రంగు తిరుపతి,రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి, రమేష్, సత్యం, నర్సయ్య, శివరాజాం, అశోక్, మహేష్, ప్రశాంత్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

**-ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, బీర్పూర్ /సారంగాపూర్, జులై 7 :** జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బీర్ పూర్ మండలంలోని చిన్న కొల్వాయి, తాళ్ల ధర్మారం, తుంగూరు గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న గ్రామపంచాయతీ



భవనాలు, పాఠశాలల్లోని వంట గదులు, ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని, పాఠశాలల్లో నిర్మిస్తున్న వంట గదులు అన్ని సౌకర్యాలతో పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అనంతరం సారంగాపూర్ మండలంలోని నాగపు గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు నమోదు అయ్యేలా విస్తృత అవగాహన కల్పించాలని, దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఈఈ (పీఆర్) లక్ష్మణరావు, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, బి.ఎల్.వో లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**-గ్రామ సభల ద్వారా రీ సర్వే పనులు వేగవంతం చేయాలి**

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల / మేడిపల్లి, జులై 7 :** ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని , గ్రామ సభల ద్వారా రీ సర్వే పనులు వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే మరియు సర్ ప్రక్రియతో పాటు కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలోని జాతీయ రహదారి భూసేకరణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ,



వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా మేడిపల్లి మండలంలోని దమ్మన్న పేట గ్రామంలో భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు(గ్రామ స) నిర్వహించారు. భూమి రీ- సర్వే చేయుటలో చట్టం పరిదిలో వున్నా సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి ఇట్టి గ్రామ సభలో గ్రామ రైతులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. అనంతరం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను పరిశీలించి, పెండింగ్లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, అర్హులైన భూ యజమానులకు ఎలాంటి జాప్యం లేకుండా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, భూమి కొలతల ఏ.డి కిషన్ ప్రసాద్, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన ఫలితాల్లో రామకృష్ణ విద్యార్థుల హవా

**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 7 :** శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలు




సాధించారు. బీఎస్సీ లైఫ్ సైన్స్లో బత్తుల షారోన్ ప్రతి సెమిస్టర్లో 9 ఎస్జీపీఏతో మొత్తం 9.15 సీజీపీఏ సాధించింది. గాజుల అనూష, ఉరుబా హానిస్ 9.48, జాదవ్ కీర్తి 9.16, తడగొండ పల్లవి 9.08 సీజీపీఏ సాధించారు. బీఎస్సీ మ్యాథ్స్లో శ్రీ గద్దె శృతి 9.44, కోడగంటి రోషిని, ఆయేషా తపస్సు 9.24, హురియా ఫాతిమా 9.0 సీజీపీఏ సాధించారు. బీ.కామ్లో బోదాసు సౌమ్య, సునాకారి రాజేశ్వరి 9.08 సీజీపీఏ సాధించి ప్రతిభ చాటారు. వీరితో పాటు పలువురు విద్యార్థులు డిస్టింక్షన్లో ఉత్తీర్ణులయ్యారు. టాపర్లను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, సిబ్బంది అభినందించారు.

## అంజన్నను దర్శించుకున్న ఆర్పీ పట్నాయక్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 7 :** జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం స్వాగతం పలికారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ ముఖ్య అర్చక లక్ష్మణచారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి స్వామివారి ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ కొండగట్టు శ్రీఆంజనేయస్వామి వారి దర్శనం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని,స్వామివారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ సుపేరెండేంట్ ఉపాధ్యాయుల చంద్ర శేఖర్,టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ ఉన్నారు.

## 11లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, జులై 7 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో రూ. 11 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు.రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరైనట్లు తెలిపారు. స్థానిక సర్పంచ్ బండమీద కవితగోపి,ఉపసర్పంచ్ గండ్ర ప్రతాప్‌రావు ప్రజాప్రతినిధులు, ఇట్టి పనులను అధికారికంగా ప్రారంభం చేశారు.ఈ అంతర్గత రోడ్లనిర్మాణం తోప్రజలకు సౌఖర్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గండ్ర శ్రీకాంత్ రావు,వార్డ్ సభ్యులు బందెల నర్సయ్య, రంగు సుజాతమారుతి,కస్తూరి సుమలతమల్లేష్, ద్యావనపెల్లి శిరీష అశోక్,ఎనగందులనరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, గుమ్ముల వెంకటేశ్,వెలగందుల సంతోష్, గుమ్ముల అజయ్,గుమ్ముల సతీష్, మూగల సతీష్,రేగుంట నర్సయ్య, సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో నూతన భరోసా కేంద్రం ప్రారంభం

**-బాధిత మహిళలు, చిన్నారులకు భరోసా**

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 07 :** మహిళలు, చిన్నారుల రక్షణే ప్రధాన ధ్యేయంగా ఎన్.టి.టి డేటా బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సామాజిక బాధ్యత కార్యక్రమం కింద నిర్మించిన నూతన భరోసా కేంద్రాన్ని ఈరోజు నిర్మల్ లోని ఎల్లపెల్లి లో అధికారికంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి హాజరయ్యారు.దీనికన్నా ముందు భరోసా ఆవరణలో జిల్లా ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది.మహిళలు ,చిన్నారులకు భద్రత,రక్షణ,చట్టపరమైన సహాయం,మానసిక పరామర్శ, పునరావాస సేవలను ఒకే వేదికపై అందించేందుకు భరోసా సెంటర్ కీలక పాత్ర పోషించనుంది.ఈ కేంద్రం ద్వారా బాధితులకు సత్వర,సమగ్ర సేవలు అందుబాటులోకి రావడంతో పాటు



వారి పట్ల మరింత సున్నితమైన, సమర్థవంతమైన సహాయ వ్యవస్థ బలోపేతం కానుంది.భరోసా కేంద్రం ద్వారా బాధితులకు పోలీసు సహాయం, వైద్య సేవలు,మానసిక కౌన్సెలింగ్, న్యాయ సహాయం,పునరావాస సేవలు ఒకేచోట అందించబడుతున్నాయని, బాధితులు న్యాయ ప్రక్రియ పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు శిక్షణ పొందిన కౌన్సెలర్లు,సపోర్ట్ పర్సన్లు,న్యాయ నిపుణులు,వైద్య సిబ్బంది,పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.మహిళలు,చిన్నారుల సంక్షేమం కోసం నూతన భరోసా సపోర్ట్ సెంటర్ భవన నిర్మాణానికి కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సహకరించిన ఎన్‌టిటి డేటా బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు,ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ క్రునాల్ పటేల్‌కు జిల్లా పోలీసు శాఖ తరపున జిల్లా ఎస్పీ.జానకి షర్మిల, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి, జిల్లా ఎస్పీ.జానకి షర్మిల,భైంసా ఏఎస్పీ సాయి కిరణ్,నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఎన్‌టిటి డేటా బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రునాల్ పటేల్,సంస్థ ప్రతి నిధులు తిరుమల రెడ్డి,ఖుష్ గుప్తా, అనిల్, సాయి కిరణ్, శివచరణ్ రెడ్డి, న్యాయాధికారులు,పోలీసు అధికారులు, భరోసా కేంద్ర సిబ్బంది,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# సరిహద్దులు దాటిన మానవత్వం

**-చిన్నారులకు అండగా నిలిచిన పౌర సమాజం**
**-విధి వంచించిన వేళ... మానవత్వం పంచిన అండ**

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**



ఆధునిక సమాజంలో సాంకేతిక విప్లవం సృష్టించిన సామాజిక మాధ్యమాలు కేవలం సమాచార మార్పిడికి,వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా,ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడే సంజీవనిగా మారగలవని జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో చోటుచేసుకున్న ఈ అసాధారణ సంఘటన నిరూపించింది.మనుషుల మధ్య భౌతిక దూరాలు పెరుగుతున్నా, మనసుల మధ్య మానవత్వం ఇంకా సజీవంగానే ఉందనే నమ్మకాన్ని ఈ ఉదంతం బలపరిచింది.నేరెళ్ల గ్రామానికి చెందిన మంద నరేష్,సునిత దంపతులు అత్యంత నిరుపేద కుటుంబానికి చెందినవారు. కాయకష్టం చేసుకుంటూ ఇద్దరు చిన్నారులను పోషించుకుంటున్న ఈ సాదాసీదా కుటుంబంపై విధి ఆడిన వింత నాటకం వారిని తీవ్రమైన ఆర్థిక, మానసిక సంక్షోభంలోకి నెట్టింది. ఉపాధి లేకపోవడం,రోజురోజుకూ పెరుగుతున్న అప్పుల భారం,కుటుంబ బాధ్యతల ఒత్తిడి తట్టుకోలేక కుటుంబ పెద్ద అయిన నరేష్ కొన్ని నెలల క్రితం బలవన్మరణానికి పాల్పడ్డాడు.దీంతో ఆ కుటుంబం ఒక్కసారిగా వీధిన పడింది. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి కాలం మరిన్ని పరీక్షలు పెట్టింది.నరేష్ మరణించిన కొద్ది రోజులకే భార్య సునిత అనారోగ్యం పాలైంది.ఎడమ కాలుకు సోకిన తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ కారణంగా వైద్యులు ప్రాణాలను కాపాడటానికి ఆమె కాలును తొలగించాల్సి వచ్చింది.అంతటితో ఆగకుండా, ప్రస్తుతం రెండవ కాలుకు కూడా ఇన్‌ఫెక్షన్ వ్యాపించడంతో దానిని కూడా తొలగించాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడిందని వైద్యులు నిర్ధారించారు.ఈ ఊహించని దెబ్బతో ఆ కుటుంబం కోలుకోలేని స్థితికి చేరుకుంది. తల్లి దండ్రుల అండ కోల్పోయిన ఆ ఇద్దరు చిన్నారులలో ఒకరు పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడుతుండటం ఆ కుటుంబ దైన్య స్థితికి పరాకాష్టగా నిలిచింది.ఒకవైపు భర్త వియోగం, మరోవైపు కదిలే భాగ్యం లేని అంగ వైకల్యం,చేతిలో పైసా లేని నిస్సహాయత మధ్య ఆ తల్లి పిల్లల భవిష్యత్తును తలచుకుని కన్నీరు మున్నీరైంది.ఈ హృదయవిదారక ఉదంతాన్ని స్థానిక సామాజిక కార్యకర్త, నిరంతర ఆపద్బాంధవుడు... రేణికుంట రమేష్ నిశితంగా గమనించారు. బాధితురాలి దుస్థితిని సమాజం దృష్టికి తీసుకెళ్లాలనే సంకల్పంతో ఆయన సామాజిక మాధ్యమ వేదిక అయిన ఫేస్‌బుక్‌ను వేదికగా చేసుకున్నారు. సునిత కుటుంబ పరిస్థితిని,పిల్లల దీనత్వాన్ని వివరిస్తూ ఆయన చేసిన పోస్ట్ నెటిజన్ల హృదయాలను కదిలించింది.డిజిటల్ మీడియా వేదికగా సాగిన ఈ మానవతా ప్రచారం అంతర్జాతీయ సరిహద్దులను దాటి విస్తరించింది.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు, ముఖ్యంగా ఎన్నారైలు ఈ పిలుపునకు అపూర్వంగా స్పందించారు. కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే చుక్కలు కలిసి భానుడైనట్లు, చిన్న చిన్న విరాళాల రూపంలో ఏకంగా రూ.1.33లక్షల భారీ నిధి సమకూరింది.ఈ నిధుల సేకరణలో అత్యంత పారదర్శకతను పాటిస్తూ, సేకరించిన మొత్తాన్ని నేరుగా సునిత బ్యాంక్ ఖాతాలోనే జమ చేయడం డిజిటల్ లావాదేవీల నమ్మకానికి అద్దం పట్టింది.ఆ తర్వాత స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ మహేష్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ అమర్ సమక్షంలో గ్రామ పెద్దలు, దాతలు కలిసి ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన పత్రాలను, నిధులను బాధితురాలికి అందజేశారు. ఈ ఘట్టం కేవలం ఒక కుటుంబానికి జరిగిన సహాయంగా కాకుండా, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచింది.నేటి ఆధునిక యుగంలో సామాజిక మాధ్యమాలు అపోహలకు, అసత్య ప్రచారాలకు,సమయ వృథాకు కారణమవుతున్నాయనే విమర్శలు ఉన్నప్పటికీ,వాటిని సరైన మార్గంలో ఉపయోగిస్తే సమాజంలో ఎంతటి విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చో ఈ సంఘటన నిరూపించింది. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొన్నిసార్లు సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైనప్పుడు, ఇలాంటి స్వచ్ఛంద విరాళాలు బాధితులకు తక్షణ ఉపశమనాన్ని ఇస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.జాతీయ స్థాయిలో భారతదేశంలో నిరుద్యోగం, అప్పుల భారం, సరైన వైద్య సదుపాయాలు అందకపోవడం వల్ల ప్రతి ఏటా వేలాది మంది రైతులు, చేతివృత్తుల వారు ఆత్మహత్యల శరణు వేడుకుంటున్నారు. నేషనల్ క్రైమ్‌రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం కూడా గ్రామీణ ప్రాంతాల్లో అప్పుల బాధ,అనారోగ్యం కారణంగా కుటుంబ పెద్దలను కోల్పోయి వీధిన పడుతున్న కుటుంబాల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతోంది. ఇలాంటి సామాజిక సంక్షోభ సమయా ల్లో కేవలం ప్రభుత్వాల వైపే చూడ కుండా,పౌర సమాజం మరియు డిజిటల్ వేదికలు సమన్వయంతో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో జరిగిన ఈ సంఘటన “మనిషికి మనిషే బలం”అనే సార్వ జనీన సత్యాన్ని చాటిచెప్పడమే కాకుండా ,మానవత్వం ఇంకా మరణించలేదని, అది డిజిటల్ రూపంలోనైనా సరే కష్టాల్లో ఉన్నవారిని వెతుక్కుంటూ వస్తుందని నిరూపించిన అపురూప ఉదాహరణగా నిలిచింది.సామాజిక సేవకుడు రేణుకుంట రమేష్ మానవ త్వపు సాయం మరోసారి ప్రశంసా పాత్రమైంది.

## ఆక్సిజన్ కాన్సెంట్రేట్ అందించిన ఆలయ ఫౌండేషన్



**చురకలు విలేఖరి వీణవంక జూలై 07 :** వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామనికి చెందిన కొయ్యడ రాజమ్మ (85) అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చేరగా ఆక్సిజన్ కాన్సెంట్రేట్ అవసరం ఉండగా ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె.గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో రాజమ్మ కు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ ను అందించడం జరిగింది.గత పది సంవత్సరాల నుండి ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్,వరంగల్ జిల్లాలో విద్య వైద్యం,ఉపాధి రంగాల్లో పేదలకు సేవలు అందిస్తున్నామని, వికలాంగులకు జైపూర్ ఫుట్ వయో వృద్ధులకు వీల్ చైర్ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత పల్లె బోయిన రాజ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**చురకలు విలేఖరి వీణవంక జూలై 07 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారంటీలను అమలులో భాగంగా 200 యూనిట్ల కరెంట్, రైతు భరోసా,మహళలకుఉచిత బస్ సౌకర్యం, రైతులకు సన్న వడ్ల బోనస్, కొత్త రేషన్ కార్డులను  తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలీల సత్యనారాయణఅన్నారు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పనులను చూసి ఓర్వలేక విమర్శిస్తూన్నారు. నిరుపేద కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందివ్వడంలో ముందున్నని కానీ కొంతమంది పనిగట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారు.మాజీ సర్పంచ్ మేక వీరయ్య ఉన్నారు.

## తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**-ఓటర్ల ఇమ్యూనరేషన్ అప్లికేషన్లు నింపడంకోసం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 07 :** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అందె సుభాష్ సర్ పామ్లు ఫిలప్ చేయడంలో బాగంగా గ్రామంలోని ఓటర్ల ఇమ్యూనరేషన్ అప్లికేషన్లు నింపడం గురించి గ్రామపంచాయతీ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు ఇద్దరు ఎనీమరేటర్లను ఫామ్స నింపడానికి ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మండల తాసిల్దార్ సుజాత,జి పి ఓ మేడం,ఆర్ఐ సందర్శించారు. తాసిల్దారు గ్రామంలోని ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా ఎనిమరేషన్ ఫారం ఫిలప్ చేసి ఇవ్వవలసిందిగా కోరారు.

# జూలై 10న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 07 :** జూలై 10న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ నున్న విద్యాసంస్థల బంద్‌ను విజయ వంతం చేయాలని పిలుపునిస్తూ నేతాజీ డిగ్రీ కళాశాలలో బంద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎస్ఏఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవు తున్నాయని,వాటి పరిష్కారం కోసం విద్యార్థులు,యువత పెద్ద ఎత్తున జూలై 10నజరిగే బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను వ్యతిరేకిస్తూ ఈ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

**ఏఐఎస్ఎఫ్ ప్రధాన డిమాండ్లు:**

విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి. విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకురావాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి.విద్యాశాఖ మంత్రి నియమించాలి,విద్యా వ్యాపారంగా మలుచుకొని దోపిడి చేస్తున్న ప్రవేట్, కార్పోరేట్ పాఠశాలపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, సంక్షేమ హాస్టలలో వసతులు లేక తీవ్ర ఇబ్బందులు.పడుతున్నారు. గురుకుల పాఠశాలలకు పక్కా భవనం ఏర్పాటు చెయ్యాలి, టిచర్ పోస్టులను భర్తీ చెయ్యాలి, కళాశాలలో ర్యాగింగ్ పేరుతో అమ్మాయిల పట్ల జరుగుతున్న దాడులు, హత్యాచారాలను అరికట్టాలి. ఒత్తిడి విద్యా విద్యార్థులకు ఉరి తడైందన్నారు. నాణ్యమైన, ఉచిత విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి. జూలై 10న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు మరియు ప్రజాస్వామ్యవాదులు, జిల్లా లోని పాఠశాలలు,విద్యార్థులు అందరూ సహరించాలి.విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించేవరకు ఉద్యమిస్తావని హెచ్చరించారు.మాతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు సహకరించి బంద్ విజయవంతం చెయ్యాలని పిలిపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బఁరెంకల శ్రీహరిక, బోదాస్ ప్రవలిక మరియు నాయకులు ప్రవర్ష, సంధ్య, అనిల్, భాను, వంశీ, లిఖిత వైభయ్ పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ -2026 ఫారాల ఆన్‌లైన్ నమోదులో తోర్తి అరవింద్ సేవలు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 07 :** మానకొండూరు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్‌లో ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసిన ఓటర్లకు ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియలో యువజన కాంగ్రెస్ మానకొండూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు తోర్తి అరవింద్ విశేషం గా సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజలు తీసుకొచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను పరిశీలించి, సంబంధిత వివరాలను అధికారిక పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అవ గాహన కల్పించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో ఓటర్ల వివరాల ధృవీకరణ అత్యంత ముఖ్యమైనదని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా తోర్తి అరవింద్ మాట్లాడుతూ, "ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎస్ఐఆర్- 2026 ప్రక్రియ పూర్తయ్యే వరకు హెల్ప్ డెస్క్ ద్వారా నిరంతరంసేవలు అందిస్తాము. ఎవరికైనా ఆన్‌లైన్ నమోదు విషయంలో ఇబ్బందులు ఉంటే యువజన కాంగ్రెస్ హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి ఉచితంగా సేవలు పొందవచ్చు అని తెలిపారు.



ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ప్రజా సేవే తమ ధ్యేయమని పేర్కొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో

# తనిఖీలు చేపట్టిన సిఐ ఎస్ఐ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 07 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఓ వెంకటేష్, ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఫర్టిలైజర్ షాపులలో నకిలీ విత్తనాలు అమ్మినట్లు తేలితే ఫర్టిలైజర్ షాపుల లైసెన్సులు ఉన్నతాధికారులతో మాట్లాడి రద్దు చేయిస్తామని సీఐ హెచ్చరించారు. ఎవరైనా వ్యాపారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే రైతులు సమాచారం అందించాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



# కార్మికుల పక్షాన పోరాటం చేస్తా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 7 :** కార్మికుల పక్షాన పోరాటం చేయడమే తమ ప్రథమ ధ్యేయమని భారతీయ జనతా పార్టీ కార్మిక బాగా శాఖ తెలంగాణ జాయింట్ కన్వీనర్ బద్రి దేవేందర్ పటేల్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనపై నమ్మకంతో పదవి అప్పగించిన అందే శ్రీనివాస్ కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు కి , కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, మరియు కేంద్ర హోమ్ మినిస్టర్ బండి సంజయ్ కు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డికి ధన్యవాదాలు అని అన్నారు. తెలంగాణ లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని ఆ సమస్యపై పోరాటం చేయడమే తమ బాధ్యత అని అన్నారు. అలాగే సింగరేణి అధికారులు తమ సమస్యల కోసం సమ్మె చేయడం జరుగుతుందని వారి సమ్మెకు తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ మరింత బలోపేతం చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ప్రతి కార్మికునికి న్యాయం జరిగేలా వారికి అండగా నిలుస్తానని అన్నారు. గతంలో తాను పెద్దపల్లి జిల్లా భారతీయ యువమోర్చా అధ్యక్షునిగా కొనసాగి పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఈ పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. ఏదైనా కార్మికునికి అన్యాయం జరిగినచో వారికి అండగా ఉండి న్యాయం జరిగే వరకు తన వంతుగా పోరాటం చేసి అతనికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా ఉంటానని అన్నారు.

# ఆశా డే...నులిపురుగుల అవగాహన సదస్సు

**-మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరియా అంజుమ్**



**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 07 :** ఎల్లారెడ్డిపేట పి హెచ్ సి లో ఆశా డే నులిపురుగుల అవగాహన సదస్సు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరియా అంజుమ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు డిఎం హెచ్ఓ డాక్టర్ అంజలి ఆల్ఫ్రేడ్ డి వై డి హెచ్ ఓ డాక్టర్ నాగేంద్రబాబు పిఓఎన్సిడి డాక్టర్ రామకృష్ణ పిఓటిబి డాక్టర్ రామ్ రెడ్డి పిఓఎన్విడిసిపి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఎన్డిడి నులి పురుగుల నివారణ కోసం సంవత్సర వయస్సు నుండి 19 సంవత్సరాల వయసు వరకు ఉన్న పిల్లలకు ఎన్ డి డి మాత్రల పంపిణీ గురించి తెలియజేశారు.సోమవారం తేదీ 13-07 -2026 రోజున పిల్లలు అందరికీ ఒకేరోజు నులిపురుగుల మాత్రలు అల్బిండా జోల్ ఇవ్వాలని సదస్సులో నిర్ణయించారు.డ్రై డే గురించి దోమల నివారణ చర్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది జ్వరా పీడితుల గుర్తించి వారికి వెంటనే తగిన జాగ్రత్తలు చెప్పి ఆసుపత్రికి వెళ్ళమని చెప్పారు.టీబీ గురించి అవగాహన కల్పించారు, ఇట్టి అవగాహన సదస్సులో సూపర్వైజర్స్ ఎమ్మెల్యే హెచ్ పి ఎస్ ఐ సి డి సి ఎస్ టీచర్స్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**-టివిఎస్ ఏక్సల్ బండి, 1300/- రూపాయలు, వెండి పూత గల దేవుడి కండ్లు స్వాధీనం**

**-ఇద్దరు నిందితుల అరెస్టు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 07 :** దొంగతనం కేసును ఐదు రోజుల్లో చేదించిన ఎల్లారెడ్డిపేట ఎస్సై పోలీస్ సిబ్బంది పోలీస్ అధికారుల అభినందనలు అందుకున్నారు.తేదీ 02.07.2026 రోజున ఎల్లారెడ్డిపేట అల్మాస్పూర్ గ్రామ శివారులోని మల్లన్న గుడి, ఎల్లమ్మ గుడిలలో గుర్తుతెలియని దొంగలు తాళం పగలగొట్టి పుస్తె మట్టెలు హుండీలను డబ్బులు ఎత్తుకెల్లినారని దరఖాస్తుపై ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించి దర్యాప్తులో భాగంగా ఊరడి కుశుడు అలియాస్ లక్ష్మణ్, తండ్రి తిరుపతి, వయస్సు 20 సంవత్సరాలు, కులం బేడ బుడగ జంగం, గ్రామం అనుపురం వేములవాడ అర్బన్ మండలం ఇంకో మైనర్ వ్యక్తి ఇద్దరు కలిసి అట్టి దొంగతనానికి పాల్పడ్డారని దర్యాప్తులో తేలగా వారిని నిన్న పట్టుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా శ్రీయుత గౌరవ మెజిస్ట్రేట్ వారికి జ్యూడిషియల్ రిమాండ్ విధించినారు.ఇట్టి కేసును చేదించిన ఎస్సై కే రాహుల్ రెడ్డిని పోలీసు సిబ్బందిని ఎల్లారెడ్డిపేట సిఐ ఓ.వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించినారు.

# న్యాయం చేయాలని బాధితుడి వినతి



**చురకలు ప్రతినిధి ,మంథని, జూలై 7 :** ఓ భూమికి సంబంధించిన విషయంలో తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని మంథని రాజగోపాల్ వేడుకున్నారు. మంథని మున్సిపల్ లో తన భూమి సర్వే నెంబర్ 1112లో రెండెకరాల భూమిని ఎండోమెంట్ భూమిగా నమోదు చేసి రెవెన్యూ అధికారులు నాకు అన్యాయం చేశారని, మరోవైపు మంథని మున్సిపల్ లోనే సర్వేనెంబర్ 94డిలో 26 గుంటల పట్టాదారు సువర్ణ శ్రీనివాస్ భూమి గతంలో ఎండోమెంట్ భూమిగా ఉండేదని, దానిని 1982లో మంథని పట్టణానికి చెందిన ఓ వ్యక్తి సొంత భూమిగా మార్చుకొని లబ్ధి పొందుతున్నారని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# గట్టుదుద్దెనపల్లి సంఘం చైర్మన్‌గా చార్జీ తీసుకున్న గంగుల

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 07 :** మానకొండూర్ మండలం గట్టు దుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ గా గంగుల రాంరెడ్డి మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే సంఘం డైరెక్టర్లుగా బాకారపు సమ్మయ్య, కంకణాల రామ్మోహన్ రెడ్డి , పి.కనక రాజేశం, చిలుముల అంజలీదేవి, కనకం ఎల్లయ్య, యాళ్ల సుధాకర్ రెడ్డి, గోస్కుల భూమయ్య, మంద వీరయ్య, పెద్ది శ్రీశైలం, మహ్మద్ రజియా, రెడ్డి రవి ప్రమాణం చేశారు. అనంతరం గంగుల రాంరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ యమునారాణి, ముఖ్యకార్యనిర్వహణాధికారి మడ్డి తిరుపతి, కె.ప్రవీణ్, మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ద్యావ శ్రీనివాస్



రెడ్డి, బండారి రమేశ్, పార్టీ నాయకులు కరివేద సత్యనారాయణ రెడ్డి, కనకం కుమార్, మాతంగి సహదేవ్, మర్రి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**దేవంపల్లి విండో చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన రొంటాల**

మానకొండూర్ మండలం దేవంపల్లి సింగిల్ విండో చైర్మన్ గా పచ్చునూరు గ్రామానికి చెందిన రొంటాల లక్ష్మారెడ్డి మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డైరెక్టర్లుగా కొమ్మిడి సత్తిరెడ్డి, బాలగోని మల్లయ్య, సోమిడి మల్లయ్య,, పిట్టల సంపత్, గోపు స్వప్న, వరాహాల చారి, గాడిచెర్ల కొమురయ్య, గుండా ప్రశాంత్, రేవెల్లి ఎల్లయ్య, వెల్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి, నల్లెంగి ఐలయ్య, ఆరెల్లి నర్సమ్మ కూడా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా రొంటాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సహకార సంఘ అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలు, రుణాలు, ఇతర సహకార సేవలను సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సంఘం అభివృద్ధికి డైరెక్టర్లు, సభ్యులు, రైతులతో సమన్వయంగా పనిచేస్తూ ప్రతి రైతుకు సహకార సంఘం సేవలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ముఖ్యకార్యనిర్వహణాధికారి మల్లికార్జున్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ఎం అశోక్, మాతంగి సహదేవ్, మర్రి కుమారస్వామి,గొల్లెన కొమురయ్య, తోట శ్రీనివాస్, కనకం అశోక్, ఎడ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రశ్నిస్తే దాడులు చేస్తారా...?

**-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూలై 7 :** చొప్పదండి నియోజకవర్గం లోని కొడిమ్యాల,మల్యాల మండలాల్లో అభివృద్ధిపై ప్రశ్నించినందుకు ప్రజలపై దాడులు చేస్తున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు. ఇటీవల మల్యాల మండలం రామకృష్ణాపూర్ గ్రామ ఉపసర్పంచ్ బోనగాని మల్లేశంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయగా



మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చొప్పదండి నియోజక వర్గంలోని పలు మండలాల్లో ప్రజలు అభివృద్ధిపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు దాడులకు దిగుతున్నారని విమర్శించారు. ఇంటిపైకి వచ్చి కాంగ్రెస్ నాయకులు దాడి చేసినా వారిపై చర్యలు తీసుకోకుండా దాడికి గురైన మల్లేశంపైనే కేసు నమోదు చేయడం పోలీసుల పక్షపాతానికి నిదర్శనమ న్నారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలని, కాంగ్రెస్ నాయకులకు మాత్రం చుట్టంలా మారిందని, దాడులు చేసే వారికి రానున్న రోజుల్లో ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేశం, బల్కం మల్లేష్ యాదవ్, పిడుగు ప్రభాకర్ రెడ్డి, సురుగు శ్రీనివాస్, కొత్తూరు స్వామి, రాచకొండ చందు, కోలగాని సత్యం, ఆకునూరు మల్లయ్య, బైరి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మిన,రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు

**-నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు**
**-నకిలీ విత్తనాల అక్రమ రవాణా నియంత్రించేందుకు పోలీస్ , వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**చురకలు ప్రతినిధి సిరిసిల్ల,జూలై 07 :** నకిలీ విత్తనాలను విక్రయించినా ,రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని,తరచూ ఇటువంటి కేసుల్లో పట్టుబడే వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హెచ్చరించారు. మంగళవారం రోజున పోలీస్,వ్యవసాయశాఖ ఆధ్వర్యం



లో స్పెషల్ టీమ్‌లు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎరువుల,విత్తనాల,పురుగుమందుల స్టాక్ రిజిస్టర్స్,విక్రయ రికార్డులు, లైసెన్సులు, నిల్వలు,బిల్ రసీదులను పరిశీలించి మొదలగు అంశాలపై ఆరా తీశారు. ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా,విక్రయాలను అడ్డుకోవడానికి,పోలీస్,వ్యవసాయ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందిన్నారు. గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయడం జరిగిందని, వారియెక్క కదలికలనుఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని,నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా, అమ్మిన,రవాణా చేసిన వ్యక్తుల పై పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. రాబోవు నెల రోజులు చాలా కీలకమని జిల్లాలో ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు పై ఉంటుందని,జిల్లాలో ఉన్న ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ పై నిఘా ఉంచి నకిలీ విత్తనాల విక్రయాలను,రవాణాను అరికట్టడం జరుగు తుందన్నారు. రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ గారు సూచించారు.



## విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగుల నిరసన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూలై 7 :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జేఏసీ పిలుపులో భాగంగా జగిత్యాల సర్కిల్ పరిధిలోని మెట్ పల్లి డివిజన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఉద్యోగులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. థర్మల్ పవర్ ప్లాంట్ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ,విద్యుత్ 1 ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్కో, జెన్కో, డిస్కమ్ కార్యాలయాలతో పాటు అన్ని సర్కిల్, డివిజన్ కార్యాలయాల్లో ఈ నిరసనలు హోరెత్తాయని టీజీపీఈ జేఏసీ నాయకులు తెలిపారు. ప్రభుత్వ రంగానికి చెందిన థర్మల్ పవర్ ప్లాంట్లను ప్రైవేట్ పరంచేసే ఆలోచనను తక్షణమే మానుకోవాలని, విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల వివిధ రకాల సమస్యలను యాజమాన్యంతో పాటు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి అలాగే విద్యుత్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం టీజీపీఈ జేఏసీ ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులు, సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (07) :** ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్,ములరాంపుర్, ఫకిర్ కోండాపుర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థికి విద్య భారం కాకూడదు అనే లక్ష్యంతో 2014లో స్థాపించబడిన మెట్ పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ గత 12 ఏళ్లుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం సేవలందిస్తోందని ఈ విద్య సంవత్సరం(2026-27) ప్రభుత్వ పాఠశాల లో చదివుకునే మొత్తం 91మంది విద్యార్థులకు ఉచితంగా లాంగ్ నోటు బుక్స్, షార్ట్ నోట్ బుక్స్ , స్టేషనరీ సంవత్సరానికి సరిపడ అందచేశారు. విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజల అభ్యున్నతికి ఉచిత అంబులెన్స్, ఆర్థిక సాయం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ గౌడ్,రాంప్రసాద్, సన్నీ, గాను,ప్రశాంత్,పాఠశాలల ఉపాధ్యాయులు,విధ్యర్ధులు తదితరులు పాల్గొన్నారు.



# స్వార్థ ప్రయోజనాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం

**-ఎండాకాలంలో నిర్మాణం చేస్తే వాన కాలంలో కూలిపోయే ప్రాజెక్టులు బిఆర్ఎస్ కట్టినవి**

**-రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోనివే**

**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు విలేకరి పెద్దపల్లి,జూలై 7 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...గత నాలుగు రోజులుగా బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ప్రాజెక్టులపై రైతులకు ప్రజలకు విష ప్రచారాన్ని చేరవేస్తున్నారని అవి ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నారో ప్రజలకు, రైతులకు తెలుసని అన్నారు. రైతన్ననికి అవసరమైన నీరు అందించేందుకు పైపుల ద్వారా ఎత్తిపోసే అవసరం లేకుండానే తుమ్మడి హెట్టిని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తూమ్మిడి ఎట్టి నుండి ఎల్లంపల్లికి నీరును తీసుకువచ్చే విధంగా రూపకల్పన చేపట్టారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్ష కోట్ల రూపాయలతో ప్రజా ధనాన్ని వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వారి కుటుంబ ప్రయోజనాల కోసం నిర్మాణం చేపట్టారని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా నీళ్లను కింది నుండి పైకి ఎత్తిపోసే ప్రాజెక్ట్ కెసిఆర్ ఇంజనీర్ అవతారం ఎత్తి నిర్మించారని ఆ ప్రాజెక్టు నాలుగు నుండి ఐదు సంవత్సరాల కాలంలో ఒక సంవత్సరానికి 180 టీఎంసీల చొప్పున నీళ్ళు ఎత్తి పోసారని అబదప్పు మాటలుచెప్పి పబ్బం గడిపారు. అలా అయితే ఐదు సంవత్సరాల కాలంలో 900 టీఎంసీల నీరును పోయాల్సి ఉండగా 74.5 టిఎంసిల నీళ్లను మూడు ప్రాంతాలు మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల లిఫ్ట్ ల ద్వారా ఎల్లంపల్లికి పంపిణీ చేసి ఎల్లంపల్లిలో ఉన్న 40టీఎంసీల నీరును కలుపుకొని కేవలం 114టీఎంసీల నీళ్లను ఐదు సంవత్సరాలలో ఎత్తిపోసారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ మానస పుత్రిక అని, ప్రపంచంలో ఎనిమిదో వింత అని సొంత బస్సులలో రైతులను, ప్రజలను తరలించి టూరిజం ప్రాజెక్టుగా చూపించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఎస్సారెస్పీ ఎల్లంపల్లి వరద కాలువల ద్వారా ఈ రాష్ట్ర రైతాంగానికి కాళేశ్వరం తో సంబంధం లేకుండా గతంలో ఎన్నడులేని విధంగా 83 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతంగం పండించేందుకు నీరును అందించడం జరిగిందన్నారు. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఉన్న సమయంలో 200 కోట్లతో వరద కాలువలకు శంకుస్థాపన చేపట్టారని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి వరద కాలువలను పూర్తి చేసి ఎస్సారెస్పీ ద్వారా రెండు డ్యాములు నింపారని తెలిపారు. తుమ్మిడి ఎట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఐదున్నర కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పెట్టి వరద కాలువల నిర్మాణం చేపట్టిందని 182 కిలోమీటర్ల పైన కాలువల నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు లేఖ ఇచ్చారని వివరించారు. మీ పాలనలో ఎండాకాలంలో ప్రాజెక్టులు మొదలు పెడితే వానకాలంలో కూలిపోయే పరిస్థితిలో నెలకొన్నాయని దానికి నిదర్శనమే కాళేశ్వరం ప్రాజెక్టు అని వివరించారు. హుస్సేమియా వాగులపై నిర్మాణం చేసిన చెక్ డ్యాముల సైతం కూలిపోయాయి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలను బయట పెడుతుంటే అప్పటి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు గారిని అడ్డుకున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీ వరిదని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి, ధర్మారం, మంథని ప్రాంతాలకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్ని నాగార్జునసాగర్, పులిచింతల, హుస్సేన్ సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, మిడ్ మానేరు లోయర్ మానేరు ఏకశిలా, ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణమయ్యాయని ఇప్పటివరకు చెక్కుచెదరకుండా ఉన్నాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మా ప్రాంతాల నుండి నీళ్లు తీసుకుపోయి మీరు ఈ ప్రాంతంలో వాడుకున్నదీ నిజం కాదా అని ప్రశ్నించారు. పెద్దపల్లి టేలెంట్ ప్రాంతం పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఎండిపోయిందని ఎద్దేవా చేశారు. అబద్దాలను ప్రజలకు చెప్పడం మానేసి అవసరమైన సలహాలు సూచనలు అందించాలే తప్ప మోసపు మాటలు చెప్పడం మానుకోవాలని అన్నారు. హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతం సశ్యామలమవుతుందని అబద్ధపు మాటలు చెప్పారే తప్పా ఈ ప్రాంతానికి నీరు అందించిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు మరియు పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తనయుడు హిమాన్షుకు గాయం

**-ఏఐజీ హాస్పిటల్‌కు మాజీ సీఎం కేసీఆర్**







**చురకలు ప్రతినిధి హైదరాబాద్ జూలై 07 :** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మనవడు, కేటీఆర్ కుమారుడు హిమాన్షుకు తృటిలో ప్రమాదం తప్పింది. సోమవారం హిమాన్షు గేమ్స్ ఆడుతుండగా ముక్కుకు గాయం కావడంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అతనికి హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు ప్రస్తుతం హిమాన్షు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అయితే విషయం తెలిసిన వెంటనే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు హాస్పిటల్‌కు చేరుకున్నారు. అలాగే కేసీఆర్ సైతం ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి హాస్పిటల్‌కు వెళ్లి మనవడిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. అయితే ఈ ప్రమాదంపై కేటీఆర్ తనయుడు హిమాన్షు సైతం స్పందించాడు. ఈ ఘటనపై ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు హిమాన్షు. సోమవారం రాత్రి చిన్నపాటి గాయం కారణంగా హాస్పిటల్‌లో చేర్చారని హిమాన్షు తెలిపాడు. గాయం నుంచి కోలుకునేందుకు కాస్త సమయం పడుతుందని.. అంతవరకు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్టు హిమాన్షు తెలిపాడు. అలాగే ప్రస్తుతం తన ఆరోగ్యం బాగానే ఉందని హిమాన్షు పేర్కొన్నాడు. అలాగే ఈ ఘటనపై అటు కేటీఆర్ సైతం స్పందించారు. సోమవారం గేమ్స్ ఆడుతుండగా హిమాన్షుకు గాయం అయిందని.. ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్టు తెలిపారు. వైద్యులు కొన్ని రోజులు విశ్రాంతి కావాలని సూచించారని.. త్వరలోనే కోలుకుంటాడని తెలిపారు. హిమాన్షు ఆరోగ్యం గురించి అడిగిన అందరికీ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**-ఎస్సై సబ్బాని రాజు వివరణ**

**చురకలు విలేకరి బీర్‌పూర్ జూలై 7 :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో ఆరు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని బీర్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ పట్టివేతపై తొలుత కొంత గోప్యత నెలకొన్నప్పటికీ, మీడియా ప్రతినిధుల ప్రశ్నకు బీర్ పూర్ ఎస్సై సబ్బాని రాజు అధికారికంగా స్పందిస్తూ వివరణ ఇచ్చారు.

**రోడ్డు నిర్మాణ పనులకేనా? ఎస్సై ఏమన్నారంటే..**

ట్రాక్టర్ల పట్టివేతపై ఎస్సై సబ్బాని రాజు మాట్లాడుతూ..ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. అయితే,ఆ వాహనాల యజమానులు తాము ఏదో రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం ఈ ఇసుకను తరలిస్తున్నామని,అందుకు సంబంధించిన ప్రభుత్వ అనుమతి పత్రాలుతమ వద్ద ఉన్నాయని తెలిపినట్లు ఎస్సై పేర్కొన్నారు.

**డాక్యుమెంట్లు ఉంటేనే విడుదల.. లేదంటే కేసు!**

వాహన యజమానుల సమాధానం పై ఎస్సై స్పందిస్తూ..రేపటి (బుధవారం ) వరకు వారికి సమయం ఇచ్చామని చెప్పారు. అనుమతి పత్రాలను పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయన్నారు. ఒకవేళ వారు సరైన డాక్యుమెంట్లు చూపిస్తే నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటామని, లేనిపక్షంలో ఇసుక అక్రమ రవాణా కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సబ్బాని రాజు స్పష్టం చేశారు. దీంతో ఈ ఆరు ట్రాక్టర్ల వ్యవహారంలో రేపు ఏం జరగబోతుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఏటీఎంలలో డబ్బులు లేవు




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 7 :** హుజురాబాద్ పట్టణంలోని ఏటీఎంలలో డబ్బులు రావడం లేదు. నెల మొదటి వారం లో వినియోగదారులు లిక్విడ్ క్యాష్ కోసం ఎదురు చూస్తుంటారు. నెలవారీ ఖర్చులు మొదటి వారంలోనే చెల్లించాల్సి ఉంటుంది. కొందరు స్మార్ట్ ఫోన్లను వినియోగించని వినియోగదారులు కూడా ఉన్నారు. అలాంటివారు ఏటీఎంలలో డబ్బులు డ్రా చేసి పేమెంట్లు చేస్తుంటారు. అయితే గత వారం రోజులుగా ఏటీఎంలో డబ్బులు రావడం లేదు. దీంతో వినియోగదారులు నగదు కోసం బ్యాంకులకు వెళ్తున్నారు. అక్కడ డబ్బులు డ్రా చేసేందుకు పెద్ద క్యూ లైన్లు దర్శనం ఇస్తున్నాయి. ఈ విషయాన్ని బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకువెళ్తే డిజిటల్ చెల్లింపులు చేసుకోండని చెబుతున్నారని పట్టణానికి చెందిన భాగవతుల శ్రీకాంత్ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఏటీఎంలలో బ్యాంకులు నగదు పెట్టకపోవడం పట్ల పలువురు విస్మయ వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ వరంగల్ ప్రాంతాల్లో, ఇతర చోట్ల అన్ని ఏటీఎంలో డబ్బులు అందుబాటులో ఉంటుండగా హుజురాబాద్ లోని ఇలా బ్యాంకులు ఎందుకు చేస్తున్నాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులు, స్మార్ట్ ఫోన్ వినియోగించరాని మహిళలు నగదు చెల్లింపులపైనే ఆధారపడ్డారు. దీంతో నగదు లభ్యం కాక, పేమెంట్లు చేయలేక, బయట తమకు అవసరమైన వస్తువులు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు చొరవ తీసుకొని ఏటీఎంలలో సరిపోయినంత నగదు పెట్టాలని, తద్వారా వినియోగదారుల ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.